పేదల పెన్నిధి వైఎస్సార్

- ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి
- ఘనంగా వైఎస్సార్ జయంతి

పటాన్‌చెరు టౌన్: పేదల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులతో కలిసి పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తన జీవితాన్నే ధారపోసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేటికీ నిరుపేదల గుండెల్లో కొలువై ఉన్నారన్నారు. కాంగ్రెస్ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు కుంచల్ కిషన్, యువరాజ్ మోరే పాల్గొన్నారు.

శ్రీరాంనగర్ కాలనీలో..

పటాన్‌చెరు పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో నిర్వహించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిలో కాలనీపెద్ద వీరారెడ్డి, కాలనీవాసులు యువరాజ్, ఆనంద్‌రెడ్డి, కుమార్, ప్రకాష్, రాజేశ్వర్‌రెడ్డి, యోగేశ్వర్‌రావు, రవి, పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): మండల పరిధిలోని ఆరుట్లలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ సాయినాథ్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్యాణిబాబుగౌడ్, జిల్లా నాయకులు ఆనంద్‌గౌడ్, సతీష్, రమేష్, దత్తారెడ్డి, నరేష్, జగదీశ్, సూర్యకాంత్, అజయ్, అభిషేక్, బన్నీ, మోజాయిద్, చంద్రశేఖ ర్, ఎల్లయ్య, మహేందర్, మహిపాల్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ జయంతిని మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు సురేశ్ షెట్కార్, డాక్టర్ సంజీవరెడ్డి నివాసాలలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు.


కంది: వైఎస్సార్ విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న నాయకులు

కార్యక్రమాల్లో టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్, కౌన్సిలర్ వివేకానంద్, నాయకులు సుధాకర్‌రెడ్డి, తాహెర్ అలీ, నెహ్రూనాయక్, శంకర్ ముదిరాజ్, రాజు, అశోక్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ప్రభాకర్, డీసీసీబీ మాజీ డైరెక్టర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూస పటేల్, నాయకులు శంతప్ప, అంజయ్య, అశోక్, మల్లయ్య, శ్రీనివాస్, వీరన్న పాల్గొన్నారు.

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండల పరిధిలోని ఆరట్ల గ్రామంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, సాయినాథ్‌రెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్యాణిబాబుగౌడ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ పాల్గొన్నారు.

జహీరాబాద్: పట్టణంలో మాజీ కౌన్సిలర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో సుభాష్‌గంజ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు మహేష్,


నారాయణఖేడ్: టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు


నారాయణఖేడ్: మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

సాలమన్, కాలనీవాసులు పాల్గొన్నారు.


పటాన్‌చెరు టౌన్: శ్రీరాంనగర్‌కాలనీలో..


రాయికోడ్‌లో..


సంగారెడ్డి అర్బన్‌లో..

మఠం భిక్షపతికి సన్మానం

పటాన్‌చెరు టౌన్: తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మఠం భిక్షపతిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడేవారికి ప్రభుత్వం తగిన గుర్తింపును ఇస్తుందని తెలిపారు. తన స్నేహితుడైన మఠం భిక్షపతికి ప్రభుత్వం గుర్తింపునివ్వడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన మఠం భిక్షపతిని గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డిలో ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీడీసీ డైరెక్టర్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్


భిక్షపతిని సన్మానిస్తున్న నీలం మధు

నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు వడిత్య ప్రకాష్‌నాయక్, మాజీ సివిల్ సప్లై మెంబర్ రవినాయక్, నాయకులు శివాజీనాయక్, దినేష్‌నాయక్ కల్యాణ్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత హాస్టల్‌లో తాగునీటి సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. శనివారం సమీకృత హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ హాస్టల్లో 280 మంది విద్యార్థులకు ఒకటే ఆర్వో ప్లాంట్ ఉందని, అది కూడా సరిగా పని చేయకపోవడంతో విద్యార్థులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదే విధంగా ఇప్పటివరకు నోట్‌బుక్స్, యూనిఫాం, ప్లేట్లు, పెట్టెలు, గ్లాసులు, స్పోర్ట్స్ మెటీరియల్ రాలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం పెంచిన మెనూ 25శాతాన్ని అమలు చేయడంతో పాటు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వాలని లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రజినీకాంత్, నాయకులు రవికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

నిఖితకు రాష్ట్రస్థాయి ర్యాంకు

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్ద మండలంలోని మోర్గి మోడల్ కళాశాలకు చెందిన విద్యార్థిని నిఖిత బీపీసీలో ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో 440మార్కులకు గాను 436 మార్కులతో తెలంగాణలో ద్వితీయ ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిఖితను ఉపాధ్యాయులు అభినందించారు.


నిఖిత

భూపాల్‌రెడ్డికి సన్మానం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డిని శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, కౌన్సిలర్‌లు లచ్చిరాంనాయక్, నాగరాజు, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిని పటాన్‌చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యనారాయణ, ప్రమోద్‌గౌడ్, శ్రీను, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.


రామచంద్రాపురం: పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిని ఆయన నివాసంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కౌన్సిలర్ చంద్రారెడ్డి కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పుష్పనగేష్ మధుసూదన్‌రెడ్డి, అంజయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలకు బడ్జెట్ పెంచాలి

సదాశివపేట(సంగారెడ్డి): సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణ పరిధిలోని సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులను కల్పించాలన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచి కాస్మొటిక్ చార్జీలు, ట్రాంక్‌బాక్స్, ప్లేట్స్, నోట్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల దుకాణం ప్రారంభం

జహీరాబాద్: సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే చిరుధాన్యాల సాగును విస్తరించుకుందామని ఎంపీటీసీ నర్సింహులు అన్నారు. శనివారం మండలంలోని శేఖాపూర్ గ్రామంలో డీడీఎస్ సంఘం ఆధ్వర్యంలో చిరుధాన్యాల దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈఓ స్వర్ణ, విత్తన సంరక్షకురాలు లక్ష్మమ్మ, మంజుల, మాణిక్యం, విజయలక్ష్మి, చిన్న నర్సమ్మ, ప్రసాద్, అల్గోల్ నర్సమ్మ పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలను నివారించాలి


వినతిపత్రం అందజేస్తున్న అశోక్

నారాయణఖేడ్: మండలంలోని పైడిపల్లి, రుద్రారం, సత్తెగామ, ఖేడ్ పట్టణం మద్యం బెల్టుషాపులతో పాటు కల్తీకల్లు విక్రయాలను అరికట్టాలని ఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులు అశోక్ కోరారు. ఈ మేరకు ఖేడ్ ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

క్లుప్తంగా

గరీబ్‌షావలీ దర్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు


ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండల కేంద్రంలో శనివారం హజ్రత్ గరీబ్‌షావలీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరై గరీబ్ షావలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ నాయకులు చిటుకుల వెంకటేశ్, శాంతం సత్యనారాయణ నివాసాలకు వెళ్లి వారిని పరామర్శించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు షేక్‌హుస్సేన్, రాజేష్, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

జోగిపేట పీజీ కళాశాలను ఎత్తివేయొద్దు



ధర్నా చేస్తున్న నాయకులు

వట్‌పల్లి(అందోల్): జోగిపేటలోని పీజీ కళాశాలను ఎత్తివేయొద్దని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం జోగిపేటలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రేణుకుమార్ మాట్లాడుతూ గతంలో ఐదు పీజీ కోర్సులు ఉండగా విద్యార్థుల సంఖ్య లేదనే సాకుతో ఇప్పటికే మూడు కోర్సులు ఎత్తివేశారన్నారు. నారాయణఖేడ్, నర్సాపూర్ ప్రాంతాల నుంచి ఇక్కడికి విద్యార్థులు అధికసంఖ్యలో వస్తున్న విషయాన్ని గుర్తించకుండా పీజీ కళాశాలను ఎత్తివేయడం సరికాదన్నారు. ఎత్తివేసిన కోర్సులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, వంశీ, మైపాల్ పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు


నినాదాలు చేస్తున్న నాయకులు

నారాయణఖేడ్: కంగ్టి మండల పరిధిలోని సాదుతండాకు చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు శనివారం నారాయణఖేడ్ బీఎస్పీ ఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమన్న, మండల అధ్యక్షులు తుకారాంల ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని, బీఆర్ఎస్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

సంగారెడ్డి టౌన్: గీతకార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న గీతకార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్ అన్నారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికులకు ద్విచక్ర వాహనం, సేఫ్టీ మోకు ఇవ్వాలన్నారు. బీసీ కులవృత్తిదారులకు ఇస్తామన్న రూ.లక్ష ఆర్థికసాయాన్ని గీతకార్మికులకు కూడా ఇవ్వాలని కల్లుగీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్‌కు బడ్జెట్లో కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, ప్రధాన కార్యదర్శి హరీశ్‌గౌడ్, గౌడ సంఘం పాల్గొన్నారు.

వరుణదేవుడికి వరద పాయసం

కోహీర్(జహీరాబాద్): ఆషాఢమాస ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని ఖానాపూర్ గ్రామంలో శనివారం వరుణదేవుడికి వరద పా యసం సమర్పించారు. ఈ సందర్భంగా వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు పండాలని కోరుతూ మహిళలు, గ్రామపెద్దలు భాజాభజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి ఫకీర్‌తక్కె వాగు చెక్‌డ్యామ్ వద్ద పూజలు నిర్వహించి వరద పాయసం సమర్పించారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

◆ 'కాంగ్రెస్ విజయం ఖాయం'



రాయికోడ్(అందోల్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ కూతురు త్రిష అన్నారు. మండల పరిధిలోని సంగాపూర్ గ్రామంలో శనివారం ఆమె పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు త్రిషను సన్మానించారు. కాంగ్రెస్ మండల నాయకులు విదర్భన్‌రెడ్డి, యాదవరెడ్డి, శివకుమార్‌గౌడ్, సర్పంచ్ కేధారినాథ్ పాటిల్, నాయకులు మహంకాళి, శ్రీనివాస్, రఫిక్, సంజీవు పాల్గొన్నారు.

◆ రక్షణచట్టం ఏర్పాటు చేయాలి

సంగారెడ్డి టౌన్: న్యాయవాదుల కోసం రక్షణ చట్టం తీసుకురావాలని, న్యాయవాదులపై దాడులను అరికట్టాలని మహ్మద్ నిజాముద్దీన్ అన్నారు. శనివారం పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్, వినీలరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి యాదయ్య, మహేష్ పాల్గొన్నారు.

◆ పరామర్శ

నారాయణఖేడ్: మండల కేంద్రమైన నిజాంపేట్‌కు చెందిన ఆశన్నగారి దుర్గారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ ప్రణాళికా సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, మాజీ ఎంపీపీ బాల్‌కిషన్, నాయకులు కొండల్‌రెడ్డి, సంగారెడ్డి కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.

◆ పంటలను కాపాడాలి

నారాయణఖేడ్: జింకల నుంచి పంటలను కాపాడాలని కోరుతూ నాగల్‌గిద్ద, కరస్‌గుత్తి, మావినెల్లి, మోర్గి, శాపూర్, గోందెగాం, శికార్‌ఖాన గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. తాము కష్టపడి సాగు చేసిన సోయా, పెసర, కంది, పత్తి పంటలకు జింకలు తీవ్ర నష్టం చేస్తున్నాయని వాపోయారు. దీంతో జింకలను ఇతర ప్రాంతాలకు తరలింపచేసి పంటలను కాపాడాలని కోరారు.

◆ 16న బోనాల పండగ

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఈ నెల 16న ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించనున్నట్లు సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు మురళీధర్ తెలిపారు. సంగారెడ్డిలోని సంఘ భవనంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 11 గంటలకు పాత బస్టాండ్ వద్ద ఉన్న సంగమేశ్వర దేవాలయం నుంచి భవానీ మందిరం మీదుగా తాళ్లపల్లి రోడ్డులోని దుర్గాభవాని దేవాలయం వరకు బోనాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

◆ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కంది(సంగారెడ్డి): పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. శనివారం కంది మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత ఇళ్లు లేక ఎంతోమంది పేదలు అద్దె ఇళ్లల్లో ఉంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కందిలోని సర్వే నంబర్ 615, 460లలో ఉన్న ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సింలు, మండల నాయకులు నర్సింలు, సుజాత, చాంద్పాషా, జావీద్ పాల్గొన్నారు.

◆ టీయూ బీసీ సంఘం అధ్యక్షులుగా శ్రీకాంత్

నారాయణఖేడ్: తెలంగాణ యూనివర్శిటీ బీసీ సంఘం అధ్యక్షుడిగా కంగ్టి మండలం ముర్కుంజాల్‌కు చెందిన శ్రీకాంత్ కులకర్ణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

◆ ఫీజుల దోపిడీ అరికట్టాలి

సంగారెడ్డి అర్బన్: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాష శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలు పాటించకుండా బ్రాండ్ పేరుతో విద్యను వ్యాపారంగా మార్చుతున్నారన్నారు. దీంతో వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ కిషన్‌పవార్‌కు సన్మానం

జహీరాబాద్ టౌన్: ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరక్టర్‌గా నియమితులైన కిషన్‌పవార్‌ను శనివారం తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం (టీబెస్)నాయకులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో టీబెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్, జిల్లా కార్యదర్శి అర్జున్‌చవాన్, నాయకులు తుకారాం, హన్మంత్ పవార్, హీరు, వేణుకుమార్, లాల్‌సింగ్, రమేష్ పవార్, శ్రీసేవాలాల్ బంజారా సొసైటీ అధ్యక్షులు మోతిరాం పాల్గొన్నారు.

◆ పోడుభూముల పంపిణీపై కసరత్తు

జహీరాబాద్ టౌన్: ఈ నెల 10న జహీరాబాద్‌కు మంత్రి హరీశ్‌రావు వస్తున్న సందర్భంగా పోడు భూముల పట్టాల పంపిణీకి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆర్డీఓ వెంకట్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల తహసీల్దార్లు స్వామి, ప్రేమ్‌కుమార్, ఐదు మండలాల ఎంపీడీఓలు సుమతి, మహేష్, సుజాత, అటవీశాఖ అధికారిణి రాధికరెడ్డి పాల్గొన్నారు.

◆ ఆలయ అభివృద్ధికి విరాళం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆత్మకూర్ నాగేష్ శనివారం రూ.51వేల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం నాగేష్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కోనాపూర్ ఎంపీటీసీ అల్లం లలిత, రాష్ట్ర టీచర్స్ యూనియన్ నాయకులు పట్లోల్ల చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

◆ టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

జహీరాబాద్: టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మైత్రి డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు అన్నపూర్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ నెల 10వ తేదీ నుంచి ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 15 నుంచి 26 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మహిళలకు నెల రోజుల పాటు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. దత్తగిరి కాలనీలోని లతా బ్యూటీహబ్‌లో తరగతులను నిర్వహించనున్నట్లు వివరించారు. ఆసక్తి ఉన్న వారు 9182746623 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

◆ నేడు ఖేడ్‌లో బోనాలు

నారాయణఖేడ్: ఖేడ్‌లోని శ్రీసత్యసాయి కాలనీలోని కట్టమైసమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 8న ఆదివారం బోనాల పండుగను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు శనివారం మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సువర్ణ షెట్కార్‌తోపాటు పలువురు ప్రముఖులకు ఆహ్వానపత్రాలను అందజేశారు.

◆ టీ9ను సద్వినియోగం చేసుకోవాలి

జహీరాబాద్ టౌన్: టీఎస్ఆర్టీసీ ప్రవేశపెట్టిన టీ9ను సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ డిపో మేనేజర్ రజనీకృష్ణ శనివారం ప్రకటనలో సూచించారు. టీ9 స్కీం ద్వారా రూ.100 టిక్కెట్‌తో 60 కిలోమీటర్ల దూరం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రయాణించవచ్చని చెప్పారు. సాధరణంగా 60కిలోమీటర్ల దూరం ప్రయాణించడానికి రూ.120 నుంచి 140 చార్జీ అవుతుందన్నారు. టీ9తో రూ.40 వరకు రాయితీ పొందవచ్చన్నారు.

సంగారెడ్డిలో భారీ వర్షం



సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణంలో శనివారం సాయంత్రం భారీగా వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారులపై వర్షంనీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



అమ్మవార్లకు బోనాలు

మునిపల్లి(అందోల్): మండలంలోని పాల్కంపల్లి గ్రామంలో దుర్గమ్మ, పాపమ్మ, పోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.